# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం31 మార్చి2025 DIGITAL EDITION


## మయన్మార్‌కు భారత్ ఆపన్న హస్తం..



## మొదలైన ఆపరేషన్ బ్రహ్మ.....

ప్రజా గొంతుక డెస్క్ మార్చి 28న మయన్మార్‌లో భయంకరమైన భూకంపం విధ్వంసం సృష్టించింది. ప్రకృతి సృష్టించిన విపత్తు నుంచి మయన్మార్‌ను కోలుకునేందుకు భారత్ సహాయ కార్యక్రమాలు చేపట్టింది.ఆపరేషన్ బ్రహ్మ పేరుతో చేపట్టే సహాయక చర్యల్లో భాగంగా రెస్క్యూ బృందాలు, వైద్య సిబ్బంది, నావికాదళ నౌకలను ఆదేశానికి పంపించింది. మానవతాదృక్పథంతో మయన్మార్ రాజధాని నేపిటావ్‌కు రెస్క్యూ బృందాన్ని పంపిన మొదటి దేశం భారతదేశం అని విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పేర్కొంది ఎంఈఏప్రకారం...జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డిఆర్ఎఫ్) సిబ్బందిని తీసుకెళ్తున్న మొదటి భారత వైమానిక దళ సి-130 విమానం నేపిటావ్‌లో ల్యాండ్ అయింది. భారత, మయన్మార్ రాయబారులు వాళ్లకు స్వాగతం పలికారు. “రాజధానిలో సహాయ సిబ్బందిని మొదటగా తీసుకువచ్చినది భారతదేశం. భూకంపం తర్వాత విమానాశ్రయం మూసివేశారు. ఇప్పుడు అక్కడ ల్యాండ్ అయిన ఎన్డిఆర్ఎఫ్ బృందం ఆదివారం తెల్లవారుజామున మండలేకు వెళ్తుంది. రెస్క్యూ కార్యకలాపాల కోసం మండలే చేరుకున్న మొదటి రెస్క్యూ బృందం భారత ఎన్డిఆర్ఎఫ్ రెస్క్యూ బృందం అవుతుంది” అని ఎంఈఏ తెలిపింది.

## సన్నబియ్యం పథకం ప్రారంభం..

### ధనవంతులే కాదు పేదవారు సన్నబియ్యం తినాలి



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణవ్యాప్తంగా రేషన్కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.,సూర్యాపేట జిల్లా హుజూర్నగర్లో ఏర్పాటు చేసిన సభలో వీళ్లు పాల్గొన్నారు. అయితే రాష్ట్రంలో ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభవుతుందని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. అలాగే దాదాపు 10 లక్షల కొత్త రేషన్కార్డులు జారీ కానున్నాయని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని తెలిపారు.ఇదిలాఉండగా హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో కూడా సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక విషయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. ఫ్యూచర్ సిటీ వల్ల లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఫ్యూచర్ సిటీ అనేది కేవలం ప్రజలు నివసించే నగరం కాదు.. పెట్టుబడుల నగరమని అన్నారు. లక్షలాది మందికి ఉపాధి అందించేలా దీని నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు.ధనవంతుల లాగే పేదవారు సన్నబియ్యం తినాలని కోరుతున్నారన్నారు. 2024లో 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కువగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదని తెలిపారు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు.



## జూన్లో స్థానిక సంస్థల ఎన్నికలు?

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జూన్ నెలలో నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఈ మేరకు ప్రభుత్వం డెడ్‌లైన్‌ను నిర్ణయించిందని సమాచారం.ఇటీవల జరిగిన వివిధ రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే విధంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రమీద ఒత్తిడి తీసుకురావాలని భావిస్తోంది. ఈ మార్పులు ఏప్రిల్ 1 నుంచి రెండు నెలల వ్యవధిలో అమలులోకి వచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం లేదా న్యాయస్థానాలు దీనికి అడ్డంకులు సృష్టించినా, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. నేరుగా రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ముందుకు సాగాలని ప్రభుత్వం యోచిస్తోంది. బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం విభిన్న అవకాశాలను పరిశీలిస్తోంది. స్థానిక సంస్థలలో సామాజిక న్యాయం సాధించేందుకు రిజర్వేషన్లు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఎన్నికల రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశముంది.




## సెల్ ఫోన్ యూజర్లు ఎక్కడ ఉంటే అక్కడే ఆఫీస్




ప్రజా గొంతుక డెస్క్ సెల్ ఫోన్ వినియోగదారులు ఎక్కడ ఉంటే అక్కడే ఆఫీస్.. అనే విధంగా తమ పరిపాలన ఉండబోతోందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏ ఆఫీస్‌కు వెళ్లాల్సిన పని ఉండదని చెప్పారు. సెల్ ఫోన్ ద్వారా క్యాబ్, ఆటోలను బుక్ చేసుకోవచ్చని గుర్తు చేశారు. ఎక్కడో బయట ఉండి ఇంట్లో ఏసీ వేసుకోవాలనుకున్నా సెల్ ఫోన్ ద్వారా సాధ్యపడుతుందని పేర్కొన్నారు.సెల్ ఫోన్‌లోనే ఆదేశాలను జారీ చేసే పరిస్థితి వస్తుందని చంద్రబాబు అన్నారు. వర్చువల్ ఫిజికల్ వర్క్ చేసే పరిస్థితికి తామందరం వచ్చేశామని, అధికార వికేంద్రీకరణలో భాగంగా గతంలో ఎన్టీ రామారావు మండలాలను తీసుకొచ్చారని, తన హయాంలో ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టానని అన్నారు.ఇప్పుడు సెల్ ఫోన్ ద్వారా వినియోగదారుల చేతల్లోనే ప్రభుత్వ పరిపాలన ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సెల్ ఫోన్ లోనే ఏం కావాలంటే అది అందిస్తామని, సర్టిఫికెట్ల కోసం ఎవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదని అన్నారు. ఏ సర్టిఫికెట్ కావాలో సెల్ ఫోన్ ద్వారా అడిగితే వాటిని వాట్సప్ ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు.



## ఉచితంగా రూ.5లక్షలబీమా..

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల పథకం 70 ఏళ్ళు దాటిన వృద్ధులు కూడా వర్తించనుంది. ఏప్రిల్ నుంచి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేయనుంది కేంద్ర ప్రభుత్వం.ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీం అమలు కానుంది. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫ్రీగా రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించనుంది. ఇందులో ఉచిత చికిత్సతో పాటు సర్జరీలు, మెడిసిన్ అందించనుంది. ఈ పథకం అమలుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు 416 నెట్వర్క్ ఆసుపత్రిలో కు తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు .కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఎన్నో ఆసుపత్రులు లింక్ అయి ఉన్నాయి. ప్రభుత్వం నేరుగా ఆస్పత్రులకు బిల్లు చెల్లిస్తుంది. అయితే దీనికి ముందుగా ఆయుష్మాన్ భారత్ యోజనాలలో ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ పథకం లబ్ధి పొందుతారు. అయితే ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అన్ని చికిత్సలు అందిస్తారు.



## జిల్లా ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని,ప్రతి ఒక్కరూ ఈ తెలుగు నూతన సంవత్సర ఆరంభాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బిసి రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పట్ల హర్షం

### దూదేకుల సంఘం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్



ప్రజాగొంతుక గొంతుక (హైదరాబాద్ ప్రతినిధి మార్చి 30)హైదరాబాద్ జిల్లా కేంద్రం అమీర్ పేట్ లోని కేంద్రంలోని ఆల్ ఇండియా దళిత్ ముస్లిం రిజర్వేషన్ సమితి అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్, బిసి రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా,సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ అసెంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చరిత్ర నిర్ణయమని షేక్ సత్తార్ సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు.. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతోఆమోదంపొందిందన్నారుదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సాహసభ్యత నిర్ణయం అని నిర్ణయంతో దేశంలోని అందరితో తెలంగాణ వైపు చూస్తుందన్నారు..కేంద్ర ప్రభుత్వంలో ఒప్పించి బిల్లు ఆమోదం పొందినందుకు బిజెపి ఎంపీలు కృషి చేసి బీసీలపై ఉన్న తమచిత్తశుద్ధినినేర్పించుకోవాలన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచడంపై సీఎం రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రివర్యులకు ప్రజానీకం తరఫునుండి షేక్ సత్తార్ సాహెబ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఏప్రియల్ 2 న డిల్లీలో ధర్నా చేస్తున్న అందరి బీసీ సంఘాల నాయకులకు ప్రత్యేకంగా రాహుల్ గాంధీ గారికి అభినందనలు.



## ఉగాది రంజాన్ పండుగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

### వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆలీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు మరియు 41వ డివిజన్ ప్రజలందరు తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది పండుగను ఈ సంవత్సరం విశ్వాసు నామ సంవత్సరంగా జరుపుకుంటాము.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ మాట్లాడుతూ...ఈ ఉగాది పండుగను సాంప్రదాయబద్ధంగా ప్రతి సంవత్సరం అనవాయితిగా ఇంటిలో జరుపుకునే పండగ.ఉగాది పండుగకు గల కారణాలు.. ఉగాది పచ్చడి యొక్క విశిష్టత వాటి యొక్క ప్రత్యేకతను తెలుసుకోవడం మన బాధ్యత అన్నారు.అదే విధంగా నూతన సంవత్సరమైనా విశ్వావసునామ సంవత్సరంలో పంచాంగ శ్రవణ పారాయణం నిర్వహిస్తారు అని గుర్తు చేశారు.దీనితో పాటు ముందస్తు ముస్లింల సోదరీ,సోదరామనులు అందరు రంజాన్ వేడుకలను కూడా రేపు నిర్వహించుకోవాలి.రంజాన్ పండుగ యొక్క విశిష్టత వాటికి గల కారణాలను ఉపన్యాసాలతో పాటలతో వివరించడం జరుగుతుంది అన్నారు.ఈ పండగలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉగాది సందర్భంగా చిత్తారమ్మ తల్లిని దర్శించుకున్న శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకొని గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పార్టీ నాయకులు,ప్రముఖులు శ్రీశైలం గౌడ్ కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ఉగాది నూతన విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారుతెలంగాణ రాష్ట్ర ప్రజలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, యువజన నాయకులు,అభిమానుల,కార్యకర్తలు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### వరంగల్ జిల్లా(ఆర్ టి ఏ)మెంబర్ ఎండి.యూసుఫ్(తబ్బు)



ప్రజాగొంతుక/ వరంగల్/ప్రతినిది(గ్యాదే నవీన్): వరంగల్ జిల్లా ప్రజలకు ఎండి.యూసుఫ్(తబ్బు)నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని అన్నారు.అదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా నిండి ఉండాలని,ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎండి. యూసుఫ్(తబ్బు)ఆకాంక్షించారు.

## సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి భారీ విరాళం.

### అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.






శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చి 30: మెదక్ జిల్లా.శివంపేట మండలం, లింగోజిగూడ గ్రామపంచాయతీ తండాలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 51000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైసి ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, గుడి చైర్మన్ మా లోత్ గన్య మలోత్ రమేష్, మెగావత్ శీను, మాలోత్ రమేష్, మెగావత్ రాజు, మాలోత్ గోపియా, గోపాల్, గమ్య, లాలు, జై సింగ్, మాలోత్ సంతు, మాలోత్ వేణు, మాలోత్ దుర్గ్య, మాలోత్ బాబు, మాలోత్ నంద, నేనావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంవత్సరాది ఉగాదిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ వరంగల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ షీబారాణి అనిల్ కుమార్ మాట్లాడుతూ అదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో,సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో విలసిల్లాలని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ రాజీవ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ శుభం,మంచి జరిగి... ప్రతి ఒక్కరు భోగభాగ్యాలతో ఆనందంగా,సంతోషంగా ఉండాలని... నూతన సంవత్సరం అందరికీ శుభవార్తలు,విజయాలను తీసుకురావాలని కోరుతూ ఈ సందర్భంగా వరంగల్ ప్రజలకు జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



## ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమన్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా ఆదివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్ లోని శ్రీ మారుతి సాయి ఉమా సంగమేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని భావించి కాలనీవాసులంతా కలిసి ఈ కళ్యాణ మండప నిర్మాణానికి సహాయం చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. అనంతరం ఉగాది పర్వదినాన కళ్యాణ మండప ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రమేష్, సత్యనారాయణ, అజయ్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గసభ్యులు సుధాకర్ రెడ్డి, జేబీ శర్మ, వెంకటేశ్వరరావు, వెంకటయ్య, నారాయణరావు, మోహన్ రావు, అప్పలనాయుడు, రోహిత్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణమూర్తి, భగీరథ రెడ్డి, నమో నారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 30:మెదక్ జిల్లా.శివంపేట మండలం,లింగోజిగూడ తండాలో బ్రెయిన్ స్టాక్ తో బాధపడుతున్న మాలోత్ పద్మ,ను పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైసి ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, గుడి చైర్మన్ మా లోత్ గన్య మలోత్ రమేష్, మెగావత్ శీను, మాలోత్ రమేష్, మెగావత్ రాజు, మాలోత్ గోపియా, గోపాల్, గమ్య, లాలు, జై సింగ్, మాలోత్ సంతు, మాలోత్ వేణు, మాలోత్ దుర్గ్య, మాలోత్ బాబు, మాలోత్ నంద, నేనావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై అవగాహన సదస్సు







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండల స్థాయిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు ఇంటి వద్ద బోనకల్లు మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భారతప్రధాని మోడీ యొక్క నినాదంతో ఒకే దేశం ఒకే ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమంలో భారతదేశానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానం ఎంతో అవసరం అని భారతదేశంలో 1951 52 నుండి 1967 వరకు రాష్ట్రాల శాసనసభలకు మరియు ప్రజా ప్రతినిధుల సభలకు ఎన్నికలు ఒకేసారి జరిగాయని ప్రస్తుతం ప్రతి సంవత్సరం కొన్నిసార్లు ఒక సంవత్సరం లోపల కూడా వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని దీని ఫలితంగా భారీగా ప్రభుత్వ ఖర్చులు పెరుగుతున్నాయని అదేవిధంగా శాంతి భద్రతలు అస్తవ్యస్తమవుతున్నాయని అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ని వివిధ నాయకులని మండల నాయకులు చాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మధిర కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు బోనకల్ మండల ఇన్చార్జ్ వేణుగోపాల్ రెడ్డి సీనియర్ నాయకుడు మందడపు సుబ్బారావు రాష్ట్ర ఓబిసి నాయకులు దొంతు జ్వాలా నరసింహ కిషన్ మోర్చా నాయకులు బోల్ల బిక్షపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ ఓబిసి మోర్చా నాయకులు రుద్రగాని మాధవ్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ యువ మోర్చా నాయకులు యార్లగడ్డ రాఘవ మండల యువమోర్చా అధ్యక్షుడు కాలసాని పరశురాం మండల నాయకులు బంధం నాగేశ్వరావు బంధం వెంకటేశ్వర్లు దొంతు రాధాకృష్ణ డివిఎస్ రామారావు రమేశ్ వజ్రాల మల్లాచారి మామిళ్ళ కోటేశ్వరరావు పెంట్యాల ప్రవీణు ఇటికల సైదేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం ఉండాలి

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జి తుమ్మరపల్లి రమేష్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు మరియు 41వ డివిజన్ ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా అదివారం శు భాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు ఆయన అదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని,ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను,సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా,నూతన ఆశలు,కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభ దినమని తుమ్మరపల్లి రమేష్ పేర్కొన్నారు.ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు,తీపి,కారం,వగరు,పులుపు,ఉప్పు రుచులతో కూడి ఉంటుందని,సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు.రైతులు,కార్మికులు,నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి జరగాలని అభిలషించారు.


## 41వ డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల బాబురావు



ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):41వ డివిజన్ ప్రజలకు రాసమల్ల బాబురావు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని అన్నారు.ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా 41వ డివిజన్ ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా నిండి ఉండాలని,ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని రాసమల్ల బాబురావు ఆకాంక్షించారు.

## ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకిర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: మార్చి: 30నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడ్మనూరు మండలం వడ్డెర గూడెం మరియూ బొక్కమంతలపాడు గ్రామాలలో ఫౌండేషన్ మండల అధ్యక్షులు గోగుల యాదగిరి అద్యక్షతన రామాలయానికి మరియూ శివాలయానికి నిత్య పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూజా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ, దేవాలయాలు మనకు ఆధ్యాత్మిక నిలయాలని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని దేవాలయాలు నిత్య పూజలతో వర్థిల్లేలా చేయడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని, అందులో భాగంగానే నేడు వడ్డెర గూడెం మరియూ బొక్కమంతలపాడు గ్రామాలకు పూజా సామాగ్రి పంపిణీ చేయాలని నిశ్చయించుకున్నామని, దేవాలయాలు శక్తికి కేంద్రాలు కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా నిర్మాణాలు పూర్తి చేసుకుని హిందువులందరం భక్తి మార్గం లో నడుస్తూ భగవంతునికి దగ్గరవ్వడం ద్వారా ముక్తిని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు కందుకూరి సైదులు, ఉపాధ్యక్షులు గోలి మోహన్, అధ్యక్షులు గోగుల యాదగిరి, బొక్కమంతలపాడు మాజీ సర్పంచ్ రమేష్, ఆలయ పూజారి పిల్లి నగేష్, రేఖా రాము, వీరమళ్ళ వాసుదేవ, వడ్డెర గూడెం గ్రామ యువత మరియూ రెండు గ్రామాల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదాన

దాత ఇచ్చినవారు కె.సురేష్ తండ్రి గోవిందు,




గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 40( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం అన్నదాతల నుండి దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాతలు సద్దలోని పల్లి గ్రామానికి చెందిన, నివాసి కె. కోతి సురేష్ తండ్రి కోతి గోవిందు స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు పూజారి కృష్ణయ్య, పూజారి పాండురంగ స్వామి,అన్నదాన కమిటీ సభ్యులు,స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.

## జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

-జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు వీర రవి



ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):3వ డివిజన్ ప్రజలకు వీర రవి నూతన సంవత్సరాది ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని అన్నారు.ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా 3వ డివిజన్ ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా నిండి ఉండాలని,ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని వీర రవి ఆకాంక్షించారు.

## జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

-జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద సతీష్



ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):41వ డివిజన్ ప్రజలకు మంద సతీష్ నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని అన్నారు.ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా 41వ డివిజన్ ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా నిండి ఉండాలని,ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని మంద సతీష్ ఆకాంక్షించారు.

## ఫన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై అవగాహన సదస్సు




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్ మండల స్థాయిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు ఇంటి వద్ద బోనకల్లు మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మన ప్రియతమ నేత భారతప్రధాని మోడీ యొక్క నినాదంతో ఒకే దేశం ఒకే ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమంలో భారతదేశానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానం ఎంతో అవసరం అని భారతదేశంలో 1951 52 నుండి 1967 వరకు రాష్ట్రాల శాసనసభలకు మరియు ప్రజా ప్రతినిధుల సభల కు ఎన్నికలు ఒకేసారి జరిగాయని అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ని వివిధ నాయకులని మండల నాయకులు చాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మధిర కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు బోనకల్ మండల ఇన్చార్జ్ వేణుగోపాల్ రెడ్డి సీనియర్ నాయకుడు మందడపు సుబ్బారావు రాష్ట్ర ఓబిసి నాయకులు దొంతు జ్వాలా నరసింహ కిషన్ మోర్చా నాయకులు బోల్ల బిక్షపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ ఓబిసి మోర్చా నాయకులు రుద్రగాని మాధవ్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ యువ మోర్చా నాయకులు యార్లగడ్డ రాఘవ మండల యువమోర్చా అధ్యక్షుడు కాలసాని పరశు రాం మండల నాయకులు బంధం నాగేశ్వరావు బంధం వెంకటేశ్వర్లు దొంతు రాధాకృష్ణ డివిఎస్ రామారావు రమేశ్ వజ్రాల మల్లాచారి మామిళ్ళ కోటేశ్వరరావు పెంట్యాల ప్రవీణు ఇటికల సైదేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఉగాది శుభాకాంక్షలు

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిది(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు మరియు 41వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకుట్ల యాకూబ్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయ పండగ ఉగాది సందర్భంగా శు భాకాంక్షలు.శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలి.తెలుగు లోగిళ్లు కొత్త శోభ సంతరించుకోవాలి.కొత్త ఆశయాలు నెరవేరి సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో నవ్యోత్సాహంతో ఉగాది జరుపుకోవాలి" అని కలకోట్ల యాకూబ్ ఆకాంక్షించారు.






## శ్రీ తిమ్మప్ప స్వామి ప్రదక్షిణముతో కోరికల సాకారం

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ):కోరిన కోరికలు తీర్చే శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ ప్రదక్షణలతో కోరికలు సాకారం అవుతాయి. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడుఆదిమద్యాంతరహితుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర నూతన పర్వదిన సందర్భంగా ఆదివారం దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు దేవాలయంలో 108 సార్లు ప్రదక్షణ నిర్వహించి స్వామివారికిమొక్కుసమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల తిరుపతి అయిన మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి కోరిన కోరికలు తీర్చే ఆపద్బాంధవుడు అని అన్నారు. ఆ పరమాత్ముని ఆశీస్సులు పొందాలంటే స్వామివారి ప్రదక్షిణలు నిర్వహించి అర్చనలు నిర్వహించాలన్నారు.




## జ్యోతి రావు పూలే జయంతిని జయప్రదం చేయాలి...

-కరపత్రాలను విడుదల చేసిన బిఎస్పీ నాయకులు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ):గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణ మున్సిపాలిటీ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపల్లె రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం అయిజ మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ ఆధ్వర్యంలోకరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని,విద్య ద్వారానే కుల నిర్మూలన జరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల కొరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి.. చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలేనివివాహమాడి ఉపాధ్యాయురాలుగా తయారు చేసిన ఘనత కేవలం పూలే కు చెందుతుందన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు విద్య వ్యాప్తికై అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అలాంటి త్యాగమూర్తులనుస్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11వ తేదీన వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలన్నారు. కరపత్రాలు విడుదల చెసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు మణి కుమార్, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు, అలంపూర్ అసెంబ్లీ కోశాధికారి రాజా రత్నం, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, దావీదు, ఆంజనేయులు, రాజులు,ఇతరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రేషన్ షాపుల్లో రేపటి నుంచే సన్నబియ్యం

-జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



తెలంగాణ సర్కార్ రేషన్ కార్డు లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పింది.రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దొడ్డు బియ్యం స్థానంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నట్లు జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ప్రకటించారు.ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం చేరాయని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారని పోశాల పద్మ స్వామి గౌడ్ వెల్లడించారు.దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వరంగల్ లో నివసిస్తున్న వారు హైదరాబాద్ లో కూడా బియ్యం తీసుకోవచ్చని తెలిపారు.ఏప్రిల్ నెలలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ జరుగు తుందని జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి-గౌడ్ స్పష్టం చేశారు.




## ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు రావాలి...

ఐ- గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల పోరాట సమితి సభ్యులు యస్. సత్యన్నా,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా మల్దకల్ మండల సద్దలోని పల్లి గ్రామానికి చెందిన యస్. సత్యన్నా నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ పర్వదినం వేళ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఊటుకూరు గ్రామ వాస్తవ్యులు జక్కుల కనకరావు వెంకటరావమ్మ కుమారుడు కార్తీక్ కి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా మరియు ఉగాది సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కార్తీక్ కి శుభాకాంక్షలు మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కనకారావు అంజు నాని పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ అన్నకి మంత్రి పదవి ఇవ్వాలి..,. ఉప్పుల దయాకర్




మేడి పల్లి మండలం30 మార్చి 2025(ప్రజా గొంతుక ప్రతినిది ) తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ,ఉన్నత విద్యావంతుడు ,తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం కొట్లాడినటువంటి వ్యక్తి ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ తరపున తుంగతుర్తి నుండి 2014, 2018 జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు .అయినప్పటికీ మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ వ్యక్తిగా కొనసాగుతూ వచ్చారు. మళ్లీ 2024 సంవత్సరంలో జరిగిన ఎలక్షన్లు కచ్చితంగా గెలిచే అవకాశం ఉన్నప్పటికీ అధిష్టానం మాట కట్టుబడి ఉండి తుంగతుర్తి నుండి టికెట్ రానప్పటికీ వచ్చిన వ్యక్తికి గెలుపు కోసం పాటుపడినటువంటి గొప్ప వ్యక్తి .ఈ విధంగా అన్ని విధాల త్యాగం చేస్తూ పార్టీకి కట్టుబడి ఉన్నందున అనతి కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా త్వరలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది .కావున కచ్చితంగా అద్దంకి దయాకర్ అన్నకు మంత్రి పదవియాలని జాతీయ మాల మానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల దయాకర్ డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.

## నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం..




కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. తెలుగువారి నూతన సంవత్సరం అయినటువంటి శ్రీ విశ్వావసు నామ ఉగాది సంవత్సరమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ మరియు టీజీవో సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు వేద పండితులు శ్రీ ఆంజనేయ శర్మ మరియు వారి శిష్య బృందం చే శ్రీ విశ్వావసు నామ నూతన ఉగాది వేడుకలు మరియు శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా జరిగినది..పండితులు శ్రీ ఆంజనేయ శర్మ గారు మాట్లాడుతూ కలక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందని,మహిళా పండితులతో పంచగా శ్రవణం మొట్టమొదటి సారిగా మన కామారెడ్డి లో జరిగినది అని తెలియజేసారు.పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగినది..ఇట్టి కార్యక్రమంలో..జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్నరాల వెంకట్ రెడ్డి...జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్ మరియు సాయి రెడ్డిటీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు..సహధ్యక్షులు ఎం చక్రధర్..కోశాధికారి ఎం దేవరాజు..ఉపాధ్యక్షులు లక్ష్మణ్..జాయింట్ సెక్రెటరీ గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు..మరియు ఉద్యోగులు పాల్గొన్నారు...



## బల్గేర గ్రామంలో మెథడిస్ట్ చర్చి నిర్మాణం కొరకు 500 బస్తాల సిమెంట్...


– చర్చికి 500 బస్తాలు విరాళమం ఇచ్చినవారు గిరప్పగళ్ళ,రామక్రిష్ణ నాయుడు,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ): గద్వాల్ జిల్లా గట్టు మండలం బల్గేర గ్రామంలో మెథడిస్ట్ చర్చ్ నిర్మాణం కొరకు నాయకులు బల్గేర గిరప్ప,రామకృష్ణ నాయుడు స్లాబ్ నిర్మాణం కోసం దాదాపు గా 500 బస్తాల సిమెంట్ ఇవ్వడం జరిగింది.చర్చ్ నిర్మాణం జరుగుటకు నా వంతు సహాయంగా నేను ఆ దేవుని విను ఇష్ట పూర్వకంగా నేను కూడా చర్చి నిర్మాణంలో భాగంగా సంకల్పంతో నేను ఈ చిన్న సహాయాన్ని అందరూ సమక్షంలో మెథడిస్ట్ చర్చి ఆ దేవుని మాపైన మా కుటుంబం పైన ఉంచాలని కోరుతూ... కుటుంబ సమేతంగా డబ్బులను రామకృష్ణ నాయుడు కుటుంబం సభ్యులు మెథడిస్ట్ చర్చ్ సంఘ పెద్దలకు డబ్బులని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ నాయుడు కుటుంబ సభ్యులు, చిన్న గిరప్ప, రమేష్, హనుమంతు ,భాస్కర్, రాజేష్, ప్రసాదు, సంఘుస్తులందరూ,సంఘ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది.




## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అధ్యక్షుడు నాగిళ్ల రామచంద్రం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా వేద పండితులతోటి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడ పంపిణీ చేయడం జరిగినది. ఉగాది అంటే అందరికీ గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం.తీపి,కారం,పులుపు, వగరు,చేదు,ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, మంచి,చెడుల గురించి వివరిస్తుంది. ఈ పచ్చడిలో చెరకు,అరటిపండ్లు, మామిడికాయలు,వేపపువ్వు, చింతపండు,జామకాయలు, బెల్లం వంటి వాటిని తప్పనిసరిగా వాడతారు. అదే విధంగా ఉగాది రోజునే పంచాంగ శ్రవణం, గోపూజ, ఏరువాక ఆచారాలను పాటిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్ ఉపాధ్యక్షుడు ఉదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, చింతల ప్రభాకర్ రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి ఎలక రాజు మల్లేష్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,కార్యవర్గ సభ్యులు చేవగోని మహేష్ గౌడ్,నకరికంటి శ్రీశైలం,గట్టు పవన్,నల్ల గణేష్,కానుగు నరసింహ,పంతులు సంతోష్ శాస్త్రి, భక్తులు తదితరులు పాల్గొన్నారు..




## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

ప్రజా గొంతుక/ కేసముద్రం /మార్చి /30కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది సంవత్సర సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోకల శ్రీనివాస్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోకల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన నాటినుండి ప్రతి సంవత్సరం ఉగాది రోజున నూతన పట్టువస్త్రాలను సమర్పిస్తూ వస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోకల రాంచరణ్ వర్మ, ఆలయ పూజారి హరిఓం మిశ్రా అర్చక బృందం, ఆలయ నిర్వాహకుడు కొనకటి హరీష్ పాల్గొన్నారు.




## మాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న కడారి కల్పన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో ఆదివారం నాడు భారత ప్రధానమంత్రి నిర్వహించినటువంటి 120వ మాన్ కి బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు.అందులో భాగంగా ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలన్నారు. యోగ ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా బలవంతం కావాలనిఅన్నారు. సమ్మర్ సీజన్లో చిన్నారులు స్కిల్స్ తో పాటు కొత్త హాబీలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. సెలవుల్లో సామాజిక సేవలో పాల్గొనాలని చిన్నారులకు అడ్వైస్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి,ఊదరి రంగయ్య,పర్నె అంజిరెడ్డి,పర్నే మహేశ్వర్ రెడ్డి,కొండాపురం దుర్గయ్య,పర్నే శేఖర్ రెడ్డి,పల్లె వెంకట్ రెడ్డి,సత్యనారాయణ ఎర్రగోని, బత్తిని దాసు,ఎర్రగోని శ్రీను ,పర్నే శ్రీకాంత్ రెడ్డి, 26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, పోలేపల్లి భాస్కర్ ,ఎర్రగోని మల్లేశం, బొడ్డు మల్లేశం,కృష్ణారెడ్డి, పెద్దగోని లింగమయ్య, బాతరాజు లింగస్వామి, బాతరాజు గణేష్, ఇటికాల రామకృష్ణ రెడ్డి,శివ శంకర్ కార్యకర్తలు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించిన గట్టు యువకుడు...



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30( ప్రజా గొంతుక ):గత వారం విడుదలైన గ్రూప్ 3 ఫలితాలలో గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామానికి చెందిన టి. రమేష్ మొదటి ప్రయత్నంలోనే వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించాడు..ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు యూత్ లీడర్ కుమ్మరి శేఖర్ అందరినీ ఒకచోట చేర్చి రమేష్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తన తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు.మన గ్రామంలో ఇలాంటి ఉద్యోగాలు మరెన్నో రావాలి, రమేష్ లాంటి వాళ్లు అనేకం కావాలని కుమ్మరి శేఖర్ ఆకాక్షించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... నా విజయానికి మా అమ్మ సహకరమేనని అన్నాడు. మన గ్రామ ప్రజలు, నా మిత్రులు కూడా నన్ను చాలా ఎంకరేజ్ చేశారని గుర్తుచేసుకున్నాడు. నన్ను చూసి ఇంకా చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, మన గ్రామ ప్రతిష్టను మరింత పెంచాలని కోరారు.కష్టపడితేనే ఫలితాలు దక్కుతాయని అనవసరమైన వాటి జోలికి పోతే మన కుటుంబాలకు తీరని ద్రోహం చేసిన వారి మవుతమని యువతను చెప్పాడు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## గద్వాల జిల్లా ప్రజలకు,రైతులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు..

ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా ప్రజలకు కొత్త ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని కోరుతూ... గద్వాల జిల్లా ప్రజలకు రైతులకు ఈ సంవత్సరంలో నడిగడ్డ జిల్లా ప్రజలు అందరికీ మంచి జరగాలని..నేటి నుండి ప్రారంభమయ్యే నూతన తెలుగు సంవత్సరంలో మీకు,మీ కుటుంబ సభ్యులకు రైతన్న కుటుంబాల్లో ఆనందం నింపాలని, ఈ సంవత్సరం అంతా వారికి శుభం జరగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు, రైతులకు మిత్రులకు, అభిమానులకు సోదర సోదరీమనులకు,మీడియా మిత్రులకుప్రతి ఒక్కరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగశుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ప్రజా టీ స్టాల్ ను ప్రారంభించిన....

జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా కొండపల్లి గ్రామానికి చెందిన ప్రొప్రైటర్ లోకేష్ నూతన ప్రజా స్టాల్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య..యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సరితమ్మ చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేశారు...అనంతరం సరితమ్మ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిలో రాణించి భవిష్యత్ తరాల యువతరానికి మార్గదర్శకంగా నిలవాలని విద్య తోపాటు వ్యాపార రంగంలో కూడా యువతరం రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,మాజీసర్పంచులు,ఎంపిటీసిలు ఆయా మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ఎమ్మెల్యే విజ్జన్న...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని శాంతి నగర్ శ్రీ. సీతరాముల స్వామి దేవాలయంలో తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వేదపండితులు, పంచాంగకర్తలు ఎమ్మెల్యే విజయరమణ రావు రాశి ఫలంతో పాటు ఇతర రాశుల పంచాంగన్ని వివరించారు.అనంతరం అందరికీ ఉగాది పచ్చడి వితరణ చేసి తెలంగాణ రాష్ట్ర మరియు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## ఉగాది చిత్రం వేసిన రామకోటి రామరాజు

విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభం కలగాలి

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఉగాది చిత్రాన్ని అద్భుతంగా సబ్బుబిళ్ళ మీద చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని తీపి, చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సవాలన్ని పూయించేందుకే ఈ సంవత్సరం వచ్చిందన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ప్రజా సంఘాల నాయకులు...

పురాతన కట్టడాలను వాటి పరిరక్షణను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అన్నారు.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక):




గద్వాల రాజుల కాలం నాటి సంస్థానాదిశలకు చెందిన కొత్త భావి కబ్జాలకి గురు కాకుండా కాపాడాలని స్థానిక జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం లో మాట్లాడుతున్న...పురాతన కట్టడాల పరిరక్షణ సమితి, ప్రజాసంఘాల నాయకులు రాజుల కాలం నాటి చరిత్రత్మకమైన కొత్త బావి కట్టడాలను కబ్జా బకాసురులనుండికాపాడుకుందాంఈసందర్భంగావారుమాట్లాడుతూ...గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాధీశులకు చెందిన కొత్త బావి సంరక్షించాల్సిన బాధ్యత అందరిది.అన్య క్రాంతంనికి గురైన ఇ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టితో పుర్చడం జరిగింది. ఇట్టి విషయంపై గత జనవరి నుండి అనేక కార్యక్రమాల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ గారి ఆదేశాలను కూడా లెక్కచేయకుండా రాజకీయ నాయకులు అండ దండాలతో చరిత్ర ఆత్మకమైన కట్టడాలను కూల్చి కబ్జా చేసుకుంటున్నారు. ప్రజా సంఘాలు చేసిన ఉద్యమాల ద్వారా కలెక్టర్ గారు కొత్తబాయి పూడిక తీయాలని ఆదేశాలు జారీ చేసిన ఒక్క పూట మట్టి తీసి మద్యాంతరంగా నిలిపివేయడానికి గల కారణమేమిటని వారి అధికారులను ప్రశ్నించారు.సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుండి రక్షించాలని అన్నారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారన్నారు.స్థానిక ఎమ్మెల్యే గారు గద్వాల నియోజకవర్గంలో తమ కళ్ళ ముందు కొత్తభావినీ కబ్జా చేస్తున్న ప్రశ్నించకపోవడానికి గల కారణం ఏమిటని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ....సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావుతెలంగాణ ప్రజాఫ్రాంట్ నాయకులు,ప్రభాకర్బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు,కురువపల్లయ్య టి ఎన్ ఎస్ ఎఫ్ - రాష్ట్ర అధికార ప్రతినిధి,ఉప్పేరు సుభాన్ బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు,వాల్మీకి, కృష్ణ, నాగన్న సామాజిక ఉద్యమకారులు తదితరులు ఉన్నారు.

## పద్మనాయక యువజన సంఘం అల్లిపూర్ నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి: మార్చి 30







జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఉగాది పర్వదినం రోజు సంఘం సభ్యులు ఉగాది నూతన సంవత్సర సంబరాలు జరుపుకొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బొజ్జ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి గా కొండపలుకుల రాజు రావు, ఉపాధ్యక్షులు గా కట్ట రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి మిట్టపల్లి అజిత్ రావు ,కోశాధికారి ద్యావనపల్లి వేణు రావు, ప్రచారకార్యదర్శి పునుగోటి గంగారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తెలుగు సంవత్సరాది ఉగాదిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ఉగాది శుభాకాంక్షలు టీపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ అదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో,సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.తెలుగు ప్రజలకు ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యమని ఈ పండగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమని..తీపి,చేదు,వగరు,పులుపు కలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడి అని దీనిలో మన జీవిత భావాలను తేలిపే అనేక అంశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు,లక్ష్యాలతో ముందుకు సాగాలని,అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో విలసిల్లాలని తెలంగాణ టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.తెలుగు ప్రజలకు కొత్త పండగ ప్రారంభం ఉగాది నుంచే ఉంటుందని... ఇదే క్రమంలో షడ్రుచుల సమ్మేళనం అంటే తీపి,చేదు,పులుపు,లాగా జీవితం ఉంటుందని వీటన్నింటినీ బాధ్యతతో తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ శుభం,మంచి జరిగి...ప్రతి ఒక్కరు భోగభాగ్యాలతో ఆనందంగా,సంతోషంగా ఉండాలని... నూతన సంవత్సరం అందరికీ శుభవార్తలు,విజయాలను తీసుకురావాలని కోరుతూ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## కవి, రచయిత డాక్టర్ పోతు గంటి వీరాచారికి ఘనంగా సత్కారం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి30) సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథ స్వామి ప్రాంగణంలో (రంగని గుడి) లో స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనం,దేవాలయ కమిటీ,కోదాడ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త,కవి రత్న డాక్టరు పోతుగంటి వీరాచారి పాల్గొని కవితా గానం చేశారు. అనంతరం వీరాచారిని నిర్వాహకులు పుప్పాల కృష్ణమూర్తి,ప్రగడ భారతా రావు, వేనేపల్లి శ్రీనివాసరావు, నీలా సత్యనారాయణ, శేకు శ్రీనివాసరావు గుండుగంట్ల రంగయ్య ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మరాజా, మాడుగుల జార్జ్ కుమార్, జీవి, తదితరులు పాల్గొన్నారు



## అంతా మా ఇష్టం.మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు.

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 30 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(కొత్తగూడెం) అక్రమ అక్రమంగా బెల్టు షాపులకు మధ్యాహ్నం ట్రాలీ ఆటోలలో షాప్ షాప్ కు తరలిస్తూ అడ్డంగా ప్రజలను దోచుకుంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఇదంతా చూస్తూ అధికారులు తమకు ఏమి పట్టకనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజల్లో ఆగ్రహ ఆవేశాలు వ్యక్తం అవుతున్నాయి ఉమ్మడి కం జిల్లాలో సుమారు 210 మద్యం దుకాణాలు 56 బార్లు 3 క్లబ్లు నిర్వహిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 88 మద్యం దుకాణాలలో ఉన్నాయని జిల్లాలో 23 మండలాలు 459 గ్రామపంచాయతీలు ఉన్నాయి ఒక్కొక్క పంచాయతీలో గల్లి గల్లి కి ఒక బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న అప్పటికి వీటికి అడ్డు అదుపు లేదు రాత్రి పగలు లేదు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు అని లేవు ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. వీటి వలన యువకులు మత్తుకు బానిసై తల్లిదండ్రులకు దుర్భాషలాడుతూ కొడుతున్నా సందర్భాలు కోకోలలు ఇలా మద్యం మత్తులో భారమై సమాజానికి ప్రమాదం కరంగా మారుతున్నారు ఆరోపణలు వినిపిస్తున్నాయిమహిళలు పిల్లలు బెల్ట్ షాపుల వలన భయాందోళన గురి అవుతున్నారని ఇక అక్రమ బెల్టు షాపుల నిర్వహణపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఎందుకు బెల్టు షాపులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థం కావడం లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు గుడుంబా స్థావరాలపై నిత్యం రైడింగ్ చేసే ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా వైన్ షాపుల నుంచి మద్యాన్ని తెచ్చి ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజల జేబులు కొల్లగొడుతున్న అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు పలుమార్లు గ్రామాలలోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టా పోవడంతో మహిళలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు నిద్ర మేల్కొని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎక్సైజ్ వివరణ కోరగా మాకు ఎటువంటి కంప్లీట్లు రాలేదని ఏ బెల్ట్ షాప్ కి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్పీని జానయ్యను వివరణ కోరగా బెల్ట్ షాపులకు మేము అనుమతి ఇవ్వలేదని వాటిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదు

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) రాష్ట్ర అధ్యక్షులు



లచ్చుమల్ల వెంకన్న (యల్. వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

అసెంబ్లీలో విద్యాశాఖ బడ్జెట్ పై జరిగిన చర్చలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సంవత్సరంలో కేవలం సగం రోజులే పనిచేస్తున్నారని జీతాలు మాత్రం సంవత్సరానికి తీసుకుంటున్నారని అర్థం వచ్చేలా మాట్లాడడం సరికాదని చెప్పారు. మేము కూడా మిగతా ఉద్యోగుల లాగే పనిచేస్తున్నామని కేవలం మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం విద్యార్థులకు సెలవులు ఇస్తారని ఆసమయంలో కూడా మేము ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అందుబాటులోనే ఉంటున్నామని తెలిపారు. మీరు ఒకవేళ పిల్లలకు ఎలాంటి సెలవులు ఇవ్వకుండా బోధన సాగించే విధంగా అకాడమిక్ క్యాలెండర్ ను రూపొందించి ఇస్తే ఆ విధంగా పనిచేయడానికి ఉపాధ్యాయ లోకమంతా సిద్ధంగా ఉందని వారు తెలిపారు. మిగతా ఉద్యోగులు మాకంటే 30 రోజులు ఎక్కువగా పనిచేస్తారని అందుకు తగ్గట్టుగానే వారికి 30 సంపాదిత సెలవులు కూడా ప్రభుత్వం ఇస్తున్న విషయం ముఖ్యమంత్రి కి తెల్వనిది కాదని, విద్యాశాఖను కూడా నాన్ వేకేషన్ శాఖగా మార్చి పిల్లలకు ఎలా బోధన చేయాలో నూతన శిక్షణ కార్యక్రమాలకు ప్రణాళికలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులుగా గౌరవ ముఖ్యమంత్రి కి మా పనిదినాలను తెలియపరచవలసిన బాధ్యత మా మీద ఉందని భావిస్తున్నాం. సంవత్సరంలో 52 ఆదివారాలు, 11 రెండో శనివారాలు ఏప్రిల్ 2 శనివారం పనిచేస్తాము, ప్రభుత్వం ఉద్యోగులకు కల్పించిన 15 సాధారణ సెలవులు, 7 ప్రత్యేక సెలవులు, ఉద్యోగిని లకు 5 ప్రత్యేక సెలవులు దానితో పాటు ప్రభుత్వం ప్రకటించిన పండగ రోజులు ఉంటాయి. ఇవి ప్రభుత్వ అన్ని కార్యాలయాల ఉద్యోగులకు మాదిరిగానే ఇచ్చిన 5 ఆప్షనల్ సెలవులు, 3 స్థానిక సెలవులు ప్రతి ఉద్యోగికి ఉంటాయి. వీటితో పాటు విద్యార్థుల అలసటను తీర్చడానికి మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం ఇచ్చిన దసరా పండుగ సెలవులు 14రోజులు వాటిలో 6 రోజులు సాధారణ సెలవులే, సంక్రాంతి పండగ సెలవులు 6 రోజులు వాటిలో 3 నుండి 4 రోజులు సాధారణ సెలవులే మొత్తం 11 రోజులు మాత్రమే ఎక్కువ వస్తాయి. ఇక వేసవి సెలవులు విషయానికి వస్తే ఏప్రిల్ 24 నుండి మే 31 వరకు ఉన్న 37 రోజుల్లో 7 రోజులు సాధారణ సెలవులే 30 రోజులకు మిగతా ఉద్యోగులకు ప్రభుత్వమే ఒక నెల అదనంగా జీతం ఇస్తుంది. జూన్ 1 నుండి ప్రభుత్వం తలపెట్టే బడిబాట కార్యక్రమంలో మా ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను వెతికి పట్టకొచ్చుకుంటున్నారని తెల్పారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవులలో ,ఇంకా ఉన్నతంగా బోధించడానికి అవసరమైన నూతన శిక్షణ కార్యక్రమాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



# శ్రీ జోగులాంబ అమ్మవారుకు బంగారు కిరీటం వితరణ

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 30 (ప్రజా గొంతుక ):


గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ అమ్మ వారుకు బెంగళూరు / హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగుల బృందం వారు శ్రీ జోగులాంబ అమ్మవారుకు కి 1 కేజీ 587 గ్రా", 940 మి" గ్రా" బరువు, సుమారు రూ. 1 కోటి 60 లక్షల 10 వేల 500 విలువ గల బంగారు కిరీటమును బహూకరించారు. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జగదీశ్వర్ గౌడ్, పురంధర్, గోపాల్, జి. వెంకటేశ్వర్లు, విశ్వనాథ రెడ్డి, కార్యనిర్వాహ అధికారి ఆర్ పురంధర్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదంలో నాలుగు ఇల్లు దగ్ధం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

వంట గ్యాస్ లీక్ అయి నాలుగు ఇల్లు దగ్ధమైన సంఘటన దుమ్ముగూడెం మండలం పిరాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో పిరాయిగూడెం గ్రామంలోని బుర్ర పాండురాజు అనే వ్యక్తి ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకోగా చుట్టుపక్కల గల సోడి నాగేశ్వరరావు, సోంది వెంకటి, వాగే లక్ష్మయ్య లకు చెందిన ఇళ్లకు కూడా మంటలు వ్యాప్తి చెందాయి. ఈ సేవథ్యంలో మొత్తం నాలుగిల్లు పూర్తిగా కాలిపోగా, మరో రెండిల్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 30 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే లోపే సర్వం కోల్పోయి భారీ ఆస్తి నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం కావడంతో తరచూ జరిగే అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో ఒక అగ్నిమాపక శకటాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఈ సందర్భంగా కోరుతున్నారు.



# ఘనంగా తెలంగాణ లెజెండ్ న్యూస్‌కార్యాలయప్రారంభోత్సవం

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిజాయితీతో పనిచేసే మీడియా అవసరం బీజెపి రాష్ట్ర నాయకులు అందె బాబయ్య ప్రజా గొంతుక/

షాద్‌నగర్ పట్టణంలోని సాయి బాలాజీ టౌన్‌షిప్ లో ఈరోజు తెలంగాణ లెజెండ్ న్యూస్ కార్యాలయాన్ని శుభారంభం చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశీ కృష్ణ, ప్రశాంత్ ముదిరాజ్, పద్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ నిర్వాహకులు అతిథులను సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ,"తెలంగాణ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిజాయితీతో పనిచేసే మీడియా అవసరం. ఈ లక్ష్యంతో తెలంగాణ లెజెండ్ న్యూస్ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, స్థానిక గౌరవనీయులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# బాబన్నా ఇంట్లో పచ్చడి స్వీకరించిన బీజేపీ నేతలు!

ప్రజా గొంతుక/షాద్ నగర్

తెలుగువారి సాంస్కృతిక పండుగ ఉగాది సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందె బాబన్నా నివాసంలో బీజేపీ యువనేతలు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బీజేపీ కేశంపేట జనరల్ సెక్రటరీ పద్మ కృష్ణయ్య ఉగాది పచ్చడి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"ఉగాది పండుగ కొత్త ఆశలను, సంతోషాన్ని తీసుకువస్తుంది. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. త్వరలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడాలని, అందరి భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధిని సాధించాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





# షాద్‌నగర్‌లో బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

ప్రజా గొంతుక/షాద్ నగర్

షాద్‌నగర్ పట్టణంలో బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి %ఁ% పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని ఉగాది పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ప్రాముఖ్య అతిథుల హాజరుఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్ల కృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి శాలువాలతో సన్మానం నిర్వహించారు. పండితుల ద్వారా పంచాంగ శ్రవణంఆయ్య ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఉగాది పచ్చడి ప్రత్యేకతను వివరిస్తూ, కొత్త సంవత్సర ఫలితాలపై పండితులు అవగాహన కల్పించారు. పాల్గొన్న ముఖ్య నాయకులుబీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా, చెన్న బాలరాజు, వరప్రసాద్, తంగేడు పల్లి శంకర్, భూషం నరేష్, బాస రాజేందర్, పాలడి శ్రీను, శివ ముదిరాజ్, సురేందర్, రవి తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకుల ఉత్సాహంఈ వేడుకలో మహిళా నాయకులు నవనీత, సౌజన్య, మమత, ఉమా దేవి, నారద బాలమణి, సుజాత, శాంత, శకుంతల, వసంత తదితరులు పాల్గొని ఉత్సాహభరితంగా ఉగాది పండుగను జరుపుకున్నారు.

# తెలుగు సంవత్సరాది ఉగాదిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

వరంగల్ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు ఉగాది శుభాకాంక్షలు జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ వరంగల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షిభారాణి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ప్రజలు ఆనందోత్సాహాలతో,సుఖసంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉగాది పండగతోనే అన్ని పండగలు ప్రారంభమవుతాయని కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండగా ఎంతో ప్రాముఖ్యమని ఈ పండగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమని..తీపి,చేదు,వగరు,పులుపు కలిపిన సమ్మేళనమే ఉగాది పచ్చడి అని దీనిలో మన జీవిత భావాలను తెలిపే అనేక అంశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఉగాది పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు,లక్ష్యాలతో ముందుకు సాగాలని,అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో విలసిల్లాలని జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలుగు ప్రజలకు కొత్త పండగ ప్రారంభం ఉగాది నుంచే ఉంటుందని... ఇదే క్రమంలో షడ్రుచుల సమ్మేళనం అంటే తీపి,చేదు,పులుపు,లాగా జీవితం ఉంటుందని వీటన్నింటినీ బాధ్యతతో తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ శుభం,మంచి జరిగి... ప్రతి ఒక్కరు భోగభాగ్యాలతో ఆనందంగా,సంతోషంగా ఉండాలని... నూతన సంవత్సరం అందరికీ శుభవార్తలు,విజయాలను తీసుకురావాలని కోరుతూ ఈ సందర్భంగా వరంగల్ ప్రజలకు జిడబ్ల్యుఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.



# రంజాన్ పండగను ఆనందంగా జరుపుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట



పవిత్ర రంజాన్ మాసం ముగిసిన శుభవేళ ముస్లిం సోదరులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ పండగ (ఈద్%-%ఉల్%-%ఫీతర్)ను అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. నేడు రంజాన్ పండగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆమె శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిములు అందరు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారు రంజాన్ మాస పవిత్రతతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని, ఈ మాసంలో ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు .సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతృత్వాన్ని అలవరచే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలని అన్నారు.రంజాన్ పండగ పర్వదినోత్సవాన్ని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నెలవంక కనిపించిన వెంటనే పండగను జరుపుకొంటారన్నారు. కఠిన నియమాలతో కూడిన నెల రోజులపాటు ఉపవాసంతో ఉండే ఉపవాస దీక్ష యొక్క మహత్యాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రజలకు, ముస్లిం సోదరులకు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# చౌటుప్పల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా స్థానిక అఖిల యాదవ మహాసభ భవనంలో మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన సంబరాలు ఘనంగా నిర్వహించారు. షడ్రుచుల సమ్మేళన అయిన ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు.. ఉగాది అంటే యుగానికి ఆరంభం అని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం అందరి కుటుంబలలో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఆవుల యేసు యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, జి కృష్ణ యాదవ్, జే కృష్ణ యాదవ్, ఇస్తారి యాదవ్,సతీష్ యాదవ్, సాయి యాదవ్,జాల మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, నల్ల గణేష్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్, ఐలయ్య యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ సంతోషిమాత దేవాలయంలో భక్తులకుమరిన్నిసేవలుఅందిస్తాం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి 30) సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో 1995లో ప్రతిష్ట అయిన సంతోషిమాత అమ్మవారు భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ నీరాజనాలు అందుకుంటుందని శ్రీ సంతోషి మాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లిమురళీధర్ తెలిపారు. ఆదివారం నూతన సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని దేవాలయంలో నూతన దస్త్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత దేవాలయాన్ని భక్తుల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సూర్యాపేట నుండి కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ తరిస్తున్నారని తెలిపారు. అంతకుముందు దేవాలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, కోశాధికారి పాలవరపు రామమూర్తి, అకౌంట్స్ నిర్వాహకులు కొత్త మల్లికార్జున్, కమిటీ పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, బోనగిరి విజయకుమార్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, బ్రాహ్మణపల్లి దేవి దత్తు, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్ ,చింతా వెంకన్న, బచ్చు పురుషోత్తం, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సంతకు వచ్చిన ఆదివాసుల ఆకలి తీర్చుతున్న డాక్టర్ లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 174 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీ"శే" గండు గురవయ్య కీ"శే వెంకాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు జీ.వి.మాష్టారు వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో.చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ /తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీలీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదలకు ఈ విధంగా సేవలందించడం ఎంతో పుణ్యకార్యమని,ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్,శిరిపురపు శివ,సొల్లంగి నాగేశ్వరరావు, కొమరవరపు రవి,ధనుకొండ చిన్నారి, ఎర్రయ్య,పరిశుద్ధం తదితరులు తమ సేవలందించారు.



# వినాయక నగర్ కాలనీలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవనం, పచ్చడి వితరణ

– కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నీ వినాయక నగర్ కాలనీలో ఉగాది పర్వదిన సందర్భంగా సురేష్ పంతులు ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ కాలనీవాసులు తెలిపారు. సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పంచాంగ శ్రవణా అనంతరం పచ్చడి వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం, కోశాధికారి సునీల్ కుమార్ , రామకృష్ణ, అడ్వకేట్ తిరుపతి, డాక్టర్ రవీందర్, డి.రాజు, శ్రీనివాస్, కాలనీ పి ఆర్ ఓ సంజీవ్, ప్రవీణ్, నరసయ్య శ్రీనివాసరెడ్డి, నరేష్ రెడ్డి సంతోష్ రెడ్డి, చాట్ల శ్రీనివాస్ దత్తు, మహేష్ ,గంగయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ నేత జెల్లపల్లి నరేందర్

ప్రజా గొంతుక న్యూస్:శంషాబాద్



తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ సీనియర్ ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలుసుకుని శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, "తెలుగు ప్రజలందరికీ ఈ ఉగాది శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని అందించాలి" అని ఆకాంక్షించారు. అలాగే, "రాష్ట్ర అభివృద్ధిలో ఆరోగ్య రంగం కీలకమైనదని, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మంత్రి వారి నాయకత్వంలో మరిన్ని చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.

# యువత క్రీడలలో పాల్గొనడం మంచి పరిణామం

వరకాంతం జంగారెడ్డి ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగవరం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో గ్రామ యువకులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. గెలుపొందిన ఇరుజట్లకు బహుమతులు శ్రీ ఆదిమహావిష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి సురుగు శ్రీనివాస్ పన్నాల రాజురెడ్డి రాసాల జంగయ్య అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.





# కాలభైరవయ స్వామి ని దర్శించుకున్న, ఎల్లారెడ్డి శాసనసభ్యులు. మదన్ మోహన్ రావు.

ప్రజాగొంతుక. రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్

విశ్వావస నామ సంవత్సర ఉగాది సందర్భంగా రామారెడ్డి మండలం ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామి ని దర్శించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాల్లని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ముందుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి 1కోటి రూపాయల నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.



# మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 30:



మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ కోఆప్షన్ మెంబర్ దొంతి గ్రామానికి చెందిన మహమ్మద్ ఎండి లాయక్ గత నెల రోజులుగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని సోమవారం రోజున నిర్వహించుకుంటున్న రంజాన్ పండుగ సందర్భంగా మండల ముస్లిం సోదరులందరికీ పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## దేవనర్ ఫౌండేషన్ విద్యార్థులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ జన్మదిన వేడుక

ప్రజా గొంతుక న్యూస్:శంషాబాద్

బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ తన పుట్టినరోజు సందర్భంగా దేవనర్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్ విద్యార్థులతో జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలను పంచుతూ, సామాజిక సేవలో భాగంగా ఈ ప్రత్యేక వేడుకను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మహేందర్ తెలిపారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని, విద్యార్థులు మెరుగైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం కార్యకర్తలు, దేవనర్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పైడిమడుగు కవి డాక్టర్ జాగర్ల మహేందర్ కు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిఘనసన్మానం.

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం,నెల్లూరు, భారతీయ భాషా సంస్థ, నిర్వహించిన విశ్వవాసు జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో పైడిమడుగు వాసి డాక్టరు జాగర్ల మహేందర్ పాల్గొన్నారు. నేటి యువతరం యువతీ, యువకులు భారత దేశ దిక్సూచి అన్నారు. యువకులు తలుచుకుంటే ఎన్నో ప్రయోగాలను సృష్టించి విశిష్టమైన అద్భుత ఖండాలను నిర్మించగలరు. కానీ ఇప్పటి యువతరం చెడు వ్యసనాలకు బానిస కావడం చాలా బాధాకరం అన్నారు. వారి చెడు అలవాటుల నుంచీ నా కవిత్వం ఉద్భవించిందని చెబుతూ “గ్లోబలైజేషన్ యువత” అనే కవిత శీర్షికతో సభ మొత్తాన్ని ఆకట్టుకున్నారు. ఈ సమాజంలో పబ్జీ,మద్యం,గంజాయి,జూదం,ప్రేయసి,రోడ్డు ప్రమాదం మొదలైన అంశాలతో చక్కగా కవితా ఆవిష్కరించారని పూర్వ మంత్రి,ప్రస్తుత నెల్లూరు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశంసించారు. కవి డాక్టర్ జామ అన్నట్టు“గ్లోబలైజేషన్ యువతనీ ఘనత మరువకు నేలచేరితలోనాఅంతర్జాలపు పరుగులు మనకద్దు బిడ్డాప్రతిక్షణం అరుపుగోలలా ఆటలాడకు నాన్ననీస్థితిని మార్చని యుద్ధమెందుకు పబ్జీ ఒద్దురయ్య.అక్షరజ్వాలల ఉజ్వల భవిత బాటలందుకోరయ్యనేటి యుగపు శాస్త్రవేత్తవై నింగినంటేల ఎదుగుసంహరించే దారులనిడిచి శోధించిసాధించునవసమాజ స్థావన ధ్యేయంగా నువ్వు కదలరయ్య.సృష్టిని మరిచే మద్యంమత్తు కాదురా నీజీవితంగమ్యం లేని గగనయానం గంజాయి ఒద్దురా కన్నాగాడి తప్పిన లక్ష్యంనీది దారి మరిచిపోవద్దుఅవ్వయ్యల స్వేదధారలై నీవు ప్రయాణించు.తీరంతెగని పాచికలాట జూదం వదలాలి వదించే వాహనపరుగుల స్పీడు నీవే త్యేజించాలిప్రేయసిప్రేమ వలలోపడి పేగు బంధాన్ని మరవద్దు ఈ సృష్టికి మూలం ప్రగతిమార్గం మాతృమూర్తుల పూజించు”వివేకానందుడు ఆశయాలు, అబ్దుల్ కలాం కలలను సహకారం చేయాలంటే జామ గారి కవిత్వం ప్రతి బడిలో గుడిలో ఉండాలన్నారు. ఈ కవిత్వం నేటి బాలలకు, ఎదిగే యువతరానికి, రేపటి పౌరులకు దగ్గర అవ్వాలన్నారు. ఈ చెడు వ్యసనాలకు భారతదేశ యువకులు దూరం అవ్వాలని కోరారు.



## జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ కు సన్మానం...

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా నియతులైన నాయిని సురేష్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు అనంతరం జిల్లా సేవాదళ్ నూతన అధ్యక్షునిగా నియమితులైన నాయిని సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## జువ్వాడి భవన్లో పంచాంగ శ్రవణం..

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ఆదివారం విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులకు ఉగాది పచ్చడి అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మచ్చ కవిత సేవాదల్ జిల్లా అధ్యక్షులు సురేష్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ పోతుగంటి శంకర్ గౌడ్ ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా అల్లాడి శ్రీనివాస్ కట్కమ్ దివాకర్ నేతి శ్రీనివాస్ ఎడ్ల రమేష్ నేమూరిభూమయ్య చిలువేరి విజయ్ ముక్కెర లింబాద్రి ఏలాల వెంకట్ రెడ్డి బుస రాజేష్ గౌనె రాజేష్ కన్న గౌనె శంకర్ వెంకటేశ్వర్ రావు పిసరి అశోక్ గజేంగి రవీందర్ నీలగిరి భూమారావు పసుల కృష్ణప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ నాయకులు గణపురం బచ్చిరెడ్డి
కుల్కచర్ల,ప్రజా గొంతుక ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో సీతరాముల స్వామి దేవాలయంలో తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి ఆదివారం గ్రామ ప్రజలతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వేదపండితులు,పంచాంగకర్తలు రాశి ఫలంతో పాటు ఇతర రాశుల పంచాంగన్ని వివరించారు.అనంతరం అందరికీ ఉగాది పచ్చడి వితరణ చేసి తెలంగాణ రాష్ట్ర మరియు పరిగి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపినారు.

## పొత్కపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక బోనం వండి, కళ్ళు, బెల్లం పానకం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ ఉగాది పర్వదినం నుంచి గ్రామంలో పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో ఊటుకూరు గ్రామ వాస్తవ్యులు జక్కుల కనకరావు వెంకటరావమ్మ కుమారుడు కార్తీక్ కి అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా మరియు ఉగాది సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కార్తీక్ కి శుభాకాంక్షలు మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కనకారావు అంజు నాని పాల్గొన్నారు.



## ఘనంగా బర్మా స్వామి జాతర ఉత్సవాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 30 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిలుట్ల గ్రామంలో ధర్మ స్వామి జాతర ఉత్సవాలను ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఏట నిర్వహించే విధంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, బిజెపి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర గొల్ల మురళి యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, మరియు మండలంలోని పార్టీలకు అతీతంగా నాయకులు దర్శించుకున్నారు. మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, అశోక్ సాదుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బుర్ర మురళి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నెమలిని అప్పగించిన పోత్కపల్లి పోలీస్ లు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో నెమలి ప్రవేశించగా గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న బ్లూ కోర్టు పోలీసులు శంకర్, రామకృష్ణ నెమలిని స్వాధీనం చేసుకొని వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని నెమలిని స్వాధీనం చేసుకున్నారు.

# వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు


ప్రజాగొంతుక న్యూస్ జగిత్యాల రాయికల్



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో వేదపండితుల ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు విషు శర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారుఈ కార్యక్రమంలో వెల్మ కులస్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు, ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగీనేని కమలాకర్ రావు,సంయుక్త కార్యదర్సులు అయిల్నేని రవీందర్ రావు,ఇమ్మనేని ప్రశాంత్ రావు, .కోశాధికారి వెన్నమనేని కృష్ణా రావు, కార్యవర్గ సభ్యులు తాంద్ర అనిల్ రావు,సురేందర్ రావు మెన్నేని, ప్రవీణ్ రావు, రాంప్రసాద్ రావు ,పునుగోటి సురేందర్ రావు, మహిళ కార్యవర్గ సభ్యులు బల్మూరి సరళ, బోయినపల్లి హరిప్రియ, అయిల్నేని శ్రీలత మరియు మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, రాంచందర్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి మండలకేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలనీ. ఎమ్మెల్యేకు వినతిపత్రం.

ప్రజాగొంతుక. రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.




రామారెడ్డి గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రామారెడ్డి గంగమ్మ వాగు నిర్మాణ పనులను గత ప్రభుత్వము మంజూరు చేయడం జరిగినది నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వము చేసిన పనులకు నిధులు కేటాయించకపోగా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేకపోవడం వలన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం జరిగినది కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ మార్గము గుండా 15 గ్రామాల ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది రాబోయే వర్షాకాల సీజన్లలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నందున దయచేసి వెంటనే నిధులను కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లేని ఎడల రాబోయే రోజులలో పెద్ద మొత్తంలో రోడ్డు నిర్బంధం చేసి ధర్నా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలప్రధాన కార్యదర్శి మైపాల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెం శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది

# బర్మ స్వామి బ్రహ్మోత్సవాలు.

ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 30:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ బర్మా స్వామి వారి బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా పుష్ప అర్చనలతో పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే అంగరంగ వైభవంగా డోలు భజంత్రీలతో డప్పు చప్పులతో రథం బర్మా స్వామి ఆలయం చుట్టూ తిరుగుతూ బంజారీ సోదరీ సోదరులు నాట్య నృత్యాలతో తిప్పడం జరిగింది అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి గారు. ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారు. మరియు ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ ఆధ్వర్యంలో వచ్చినటువంటి అతిథులకు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానం గౌరవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మణ్,బండారి కిష్టయ్య,పిల్లి ఏ స్వాములు,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,రామస్వామి జిల్లా కాంగ్రెస్ నాయకులు మంతూరు రమేష్ గౌడ్,సూర్య చౌహన్,వైస్ చైర్మన్ మంగళపర్తి స్వామి,చిరంజీవులు,బండారి సాయి కిరణ్,బండారి ప్రవీణ్, కోశాధికారి తలారి అశోక్,మాజీ సర్పంచ్ పెదపులి రవి బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,గాండ్ల దాసు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు...

## దాన గళ్ళ యాదగిరి మేడిపల్లి మండలం 30 మార్చి 2025

ప్రజా గొంతుక న్యూస్ టుడే, (ప్రజా గొంతుక ప్రతినిధి )



బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 13వ డివిజను లోని దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీ అధ్యక్షులు సల్ల నరసింహ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ అభిషేక కార్యక్రమం, ఉగాది పచ్చడి ,పంచాంగ శ్రవణానికి, ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాన గళ్ళ.యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూజిమన సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేస్తూ వచ్చిన ఈ ఉగాది పండుగ అందరి జీవితాల్లో ఎనలేని ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను.కొత్త ఆశలు... కొత్త ఆశయాలు...కొత్త ఆలోచనలతో ఈ ఉగాది మీ జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ "విశ్వావసు" నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.దేవేందర్ నగర్ పేస్టు కాలనీ అధ్యక్షులు సల్ల నరసింహ మాట్లాడుతూ కాలనీ ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యంతో వారికి మంచి భవిష్యత్తును భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ కాలనీ వాసులకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. సాయి పంతులు పంచాంగ శ్రవణం చేస్తూ ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి ఒకరు విశ్వాస పాత్రులుగా ఉంటారని భార్యాభర్తలుకుటుంబానికి, సమాజానికి ,విశ్వాస పాత్రులుగా ఉంటారని అన్నారు .తర్వాత రాశి ఫలాల గురించి చర్చించారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ ముఖ్య శాలదారులు మంచినీళ్ల శ్రీనివాస్, కాలనీ సీనియర్ సభ్యులు పాము భాస్కర్ , వసంత,సోషల్ మీడియా ఇన్చార్జ్ మల్లెపాక శేఖర్ కాంత్ యూత్ సభ్యులు భీమ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కురుమ కులస్తుల ఉగాది వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:

విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని పెంబర్తి గ్రామంలో కురుమ కులస్తులు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.గ్రామానికి చెందిన బండ సత్తయ్య(తండ్రి బీరప్ప)ని పెద్ద కురుమగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వారి ఇంటి నుంచి కురుమ సంఘం వద్దకు చేరుకుని అక్కడి నుండి కులస్తులు అందరు కలసి అక్క మహంకాళి,కురుమల కుల దైవం బీరప్పకు డప్పు వాయిద్యాల మధ్య దేవునికి బోనం సమర్పించారు.ఇట్టి కార్యక్రమంలో బండ భాస్కర్,బండ రవి,మేకల శీను,బండ సిద్ధులు,బండ మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 30 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, మగ్దూంపూర్ గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భవనగారి శ్రీనివాస్,వారాల గణేష్,వంజరి గౌరీ శంకర్, మౌజం సాబ్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేష్ ,షరీఫ్,యాదగిరి ,రాజు, బిక్షపతి, యాదగిరి ,షఫీ,కాజా ,అలీ, షౌకత్ అలీ, ఇసుబ్ సర్వర్,పాషా మరియు గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామి క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ )



చెన్నూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో ఆదివారం విశ్వావసు ఉగాది పండుగను పురస్కరించుకుని పంచగా శ్రావణ పూజలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు నియోజకవర్గ ప్రజలకి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉగాది వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆదివారం శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఐ,జి షెడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే .ఉగాది పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించిన అర్చకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యం, మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్-మల్లీశ్వరి అర్చకులు, ఆలయ అధికారుల సీఐ నీలం రవి,ఎస్,ఐ నరేష్ కుమార్, భక్తులు శ్రవణంలో పాల్గొన్నారు.

# ఘనంగా బండ్ల ఊరేగింపు..

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కడుమూరి రాంరెడ్డి సమక్షంలో బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు పూర ప్రముఖులు పాల్గొన్నారు. మొదటగా గ్రామపంచాయతీ దగ్గర శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ పురోహితుడు మాజీ ఉపసర్పంచ్ పాండురంగయ్య ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు,ప్రజలకు పంచాంగం ఏర్పాటు చేశారు.



# ముస్లిం సోదరులందరికి పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు.


కాంగ్రెస్ పార్టీ నాయకులు హైకోర్టు న్యాయవాది........ కట్టేబోయిన అనిల్ కుమార్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకిర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:30



పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ.. పేదల ఆకలి తీర్చే పండగ రంజాన్.. పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజులపాటు నిష్ఠతో ఉపవాసాలు చేసిన మీఅందరిపై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ.. మీ అందరికి మరొక్కసారి రంజాన్ శుభాకాంక్షలు.

# ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 30 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న చింతల వెంకట్రామిరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించివిశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలకంతా శుభాలు కలగాలని శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తెలుగు సంవత్సరాది సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు, నాయకులు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ భవన్‌లో ఉగాది పంచాంగ శ్రవణం: కేసీఆర్‌కు అనుకూలంగా, రేవంత్ రెడ్డికి పదవీ గండాలు!

ప్రజా గొంతుక న్యూస్: హైదరాబాద్



తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ఏడాది గ్రహాల ప్రభావాన్ని వివరించారు. కేసీఆర్‌కు సానుకూల ఫలితాలుఈ ఏడాది తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌కే విజయమవుతుందని పంచాంగకర్త తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కర్కాటక రాశిలో జన్మించారని, ఈ ఏడాది ఆరోగ్యపరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతారని అన్నారు. "బృహస్పతి ద్వితీయ స్థానంలో ఉండటంతో పాటు శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడు, ఫలితంగా మళ్లీ ముఖ్యమంత్రిగా అధిష్టానం చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి" అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు.రేవంత్ రెడ్డికి పదవీ గండాలుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కన్యా రాశి అని పేర్కొంటూ, "ఈ ఏడాది మే 14న బృహస్పతి స్థాన మార్పు చెందుతుందనీ, అప్పటి నుంచి ఆయనకు పదవీ గండాలు పెరుగుతాయి" అని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న అనుకూల గ్రహస్థితి త్వరలో మారిపోనుందని, అనేక రాజకీయ అడ్డంకులు ఎదురయ్యే అవకాశముందని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ విజయం, కానీ ఎన్నికలు వాయిదా పడే అవకాశాలుబీఆర్ఎస్ పార్టీకి ఈ ఏడాది మీడియా దుష్ప్రచారం ఎక్కువగా ఉంటుందని, నాయకులు అందుకు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బృహస్పతి సప్తమ స్థానంలో ఉండటంతో, చిన్న స్థాయి నుంచి ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌కే విజయమని స్పష్టం చేశారు. కానీ "రాజకీయ పరిస్థితుల కారణంగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉంది" అని వెల్లడించారు.కేటీఆర్‌కు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలుఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా కేటీఆర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.రాజకీయవేత్తలకు జాగ్రత్త సూచనలురాజేశ్వర సిద్ధాంతి మాట్లాడుతూ, "కుజుడు వ్యయ స్థానంలో నిలిచిన కారణంగా ఈ ఏడాది పోలీసు వ్యవస్థకు అధిక అధికారాలు పెరుగుతాయి" అని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, కొత్త పెట్టుబడులు పెట్టడం మేలుకాదని సూచించారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగ శ్రవణం

-ముఖ్య అతిథిగా మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



యుగానికే ఆది దినంగా పరిగణిస్తూ... ప్రకృతిలో వచ్చే మార్పులకు శుభ సూచకంగా జరుపుకునే ఉగాది పర్వదినము సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్లు సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ తెలియజేశారు.సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లూయిస్ బ్రెయిలీ భవన్లో ఉగాది రోజున సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన సంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరారు.సూరారం సిఐ భరత్ కుమార్, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ లు మాట్లాడుతూ... గతమెంతో ఘనమనీ, భవిష్యత్ ఇంకా బాగుంటుందని భావిస్తూ విశ్వావసులో ముందుకు సాగిలని పేర్కొన్నారు.మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందదాయకమని, సంఘం స్థాపించిన అనతి కాలంలోనే చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ... పంచాంగం ఒక సూచిక లాంటిదని, దానిలోని అంతర్యం గ్రహించి తదనుగుణంగా నడుచుకుంటే అంతా సుఖమయమవుతుందని సూచించారు.వేద పండితులు చక్రధారి శ్రీరామ శర్మ పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా తిథి వార నక్షత్ర యోగ కరణాలనే పంచాంగాలు అంటారని, తిథి సంపదలను, వారం ఆయుష్యును, నక్షత్రం పాప హరణ, యోగం రోగనివారణ. కరణం విజయాన్ని సూచిస్తుందని శ్రీరామ శర్మ సూచించారు. ఈ సంవత్సరం నవనాయకులలో సూర్యుడు రాజైనందున ప్రతిరోజూ సూర్యనమస్కారాలు చేసుకుంటే ఎలాంటి ఆపదలు సంభవించవని అన్నారు.ఈ సందర్భంగా ఏసిపి దంపతులతో పాటు సిఐ లు భరత్ కుమార్, గడ్డం మల్లేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డిసబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, జై శ్రీరామ్ నగర్ కాలని అధ్యక్షుడు చంద్రశేఖర్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణు ముదిరాజ్ లను సంఘం సభ్యులు శాలువాలు, వేదాశీర్వచనాలతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం ఆలపించిన లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భక్తి గీతాలు అందరిని అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, సుబ్బలక్ష్మి సంజీవరావు, గీతా శ్రీధరాచార్యులు, రంగారావు, హైమ శివభాస్కర్, రాజీ ఫణింద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా "మధు ఎంటర్ప్రైజెస్" కార్యాలయం ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్,పోగుల నర్సింహారెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మార్చి 30, ప్రజా గొంతుక ప్రతినిధి

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఎన్టి కాలనీలో "మధు ఎంటర్ప్రైజెస్"కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,సిస వెంకటేష్ గౌడ్,చీరాల నరసింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సింగిరెడ్డి జంగారెడ్డి, మేకల శ్రీనివాస్ గౌడ్, ఆసర్ల బీరప్ప,నంగూరి నాగరాజు,గుండు శ్రీహరి,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొని మధు ఎంటర్ప్రైజెస్ దినదిన అభివృద్ధి చెంది వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించాలని కోరుకుంటూ యజమాని నల్ల మాస మధుసూదన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 30:



మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ కోఆప్షన్ మెంబర్ దొంతి గ్రామానికి చెందిన మహమ్మద్ ఎండి లాయక్ గత నెల రోజులుగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో, ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని సోమవారం రోజున నిర్వహించుకుంటున్న రంజాన్ పండుగ సందర్భంగా మండల ముస్లిం సోదరులందరికీ పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో "ఘనంగా ఉగాది వేడుకలు"....

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉగాది పచ్చడ పంపిణీ – పంచాంగ శ్రవణం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....జ్యోతిష్యం, పంచాంగం అనేది మన భారతీయ సనాతన నిధి అని, పంచాంగం అనేది చెడును హెచ్చరిస్తూ మంచి వైపు నడిపే మార్గమన్నారు. అనంతరం ఎమ్మెల్యే షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# "గోర్ బోలి"తెలంగాణ శాసనసభ తీర్మానం హర్షణీయం

సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్ జాటోత్ లంబాడాల భవిష్యత్తుకు పునాది భద్రాద్రి/ప్రజా గొంతుక న్యూస్:



లంబాడీల వైవిద్య సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం చివరగా జరిగిన అసెంబ్లీ సమావేశంలో 'గోర్ బోలి'భాషను రాజ్యాంగం లోని ఎనిమిదవ షెడ్యూల్ చేర్చాలని తీర్మానించడం చాలా గొప్ప విషయం ఈ విషయంపై యావత్ బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని సేవాలాల్ ఉద్యోగ సేన భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు దేశంలో సుమారుగా 15 కోట్ల మంది మాట్లాడే ఈ బంజారా భాష బోర్ బోలి నో శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం బంజారాల భవిష్యత్తుకు పునాది అని ఈ సందర్భంగా తెలిపారు

# ఘనంగా బర్మా స్వామి జాతర ఉత్సవాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 30 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిలుట్ల గ్రామంలో ధర్మ స్వామి జాతర ఉత్సవాలను ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఏట నిర్వహించే విధంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, బిజెపి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర గొల్ల మురళి యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, మరియు మండలంలోని పార్టీలకు అతీతంగా నాయకులు దర్శించుకున్నారు. మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, అశోక్ సాదుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బుర్ర మురళి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు అన్నిశుభాలేకలగాలి

ముస్లిం సోదరులకు రంజాన్ తోఫ అందజేసిన మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని వట్టవర్లపల్లి మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పర్వదిన సందర్భంగా అమ్రాబాద్ మండలంలోని వట్టవర్లపల్లి గ్రామంలో 15 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వి.ఛత్రు నాయక్ మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా ఇలాంటి పర్వదిన వేడుకలు నిలుస్తాయని కొనియాడారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం గత ఆరు సంవత్సరాలుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలో ఇలాంటి కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదిక్, వార్డు మెంబర్ శ్రీను నాయక్,విష్ణు,పరమేష్,జాంగిర్, భాష, చంద్రశేఖర్,మహర్షి,పర్వతాలు,ఉమ్మడి, విజయ్,గోపాల్,మల్లేష్,కరీం,కుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు

## గ్రామ బస్సు ఆఫీసర్ జిల్లెల చంద్రయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో పరిగి డిపో డిఎం సుకెందరరెడ్డి ఆదేశానుసారం భద్రాచలం సీతారాముల తలంబ్రాలు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర గ్రామ బస్సు ఆఫీసర్ జిల్లెల చంద్రయ్య హిందూ ఉత్సవ కమిటీ సభ్యులకు 50 మందికి బుకింగ్ చేయడం జరిగింది.అయోధ్య రాముని అక్షింతలు కావలసిన ప్రతి ఒక్కరికి బుకింగ్ చేసి పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అక్షింతలు మహిళలు మంగళహారతితో స్వాగతిస్తూ,ఇచ్చిన అక్షింతలను శుభకార్యాలకు వాడుకోవాలని సూచించారు.500 సంవత్సరాల కళ నెరవేరిన సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలను వెలిగించాలని చెప్పడం జరిగింది. డినితోపాటు శ్రీరాముడి జీవితం అందరికీ ఆదర్శమని కొనియాడారు.ప్రజలందరికి ఆరాధ్య దైవం శ్రీరాముడు అని,ఈనెల 6న జరగబోయే శ్రీ రామనవమి పండగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ అయోధ్య శ్రీరాముడి దర్శనం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, గ్రామ పెద్దలు,యువకులు,సంజీవ్ పాల్గొన్నారు.

# ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





మంచిర్యాల ఆదివారం ఉగాది పండుగ పురస్కరించుకొని శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, నివాసంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు నిర్వహించారు.. ఈ వేడుకల్లో , డి ఎఫ్ ఓ ఆశిష్ సింగ్ , పోలీస్ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, దేవి దేవతల కరుణాకటాక్షాలు అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షింస్తు పూజలు నిర్వహించినారు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల కోసం చలివేంద్రంలో ఉగాది పచ్చడి పంపిణీ....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రజల కోసం తెలుగు నూతన సంవత్సరం శుభ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ని వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మా ఫౌండేషన్ తరపున కొంతమందికి ఉగాది పచ్చడి అందించాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు ఇంకా రానున్న రోజుల్లో మండలంలో ఎన్నెన్నో ప్రజా సేవలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెయ్యనున్నట్లు తెలియజేశారు.






# ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు పరిగి ఎంఎల్ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆదివారం రోజున మక్త వెంకటాపూర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చౌడాపూర్ మండలంలోని మక్త వెంకటాపూర్ గ్రామాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు అని అన్నారు.156మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వరుసగా అమలు చేస్తుందని తెలిపారు.ఇంకా ఎవరు అయినా అర్హత ఉండి ఇల్లు రాకుంటే నెక్ట్ విడతలో తప్పకుండా వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రానివారు బాధపడకూడదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహేష్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూనా కాంట్రాక్టర్ ,హనుమంతు రాథోడ్, జె.వెంకట్,మాజీ సీనియర్ నాయకులు నూరియా నాయక్,రంజా హరియా,గుండె నాయక్,రామారావు,లాలు,రాథోడ్,సంతోష్,అభిరామ్ మాసయ్య,గ్రామ ప్రజలు లబ్బి దారులు పాల్గొన్నారు.

# ఉగాది పండగ సందర్భంగా కొండగట్టు లో భక్తుల రద్దీ

ప్రజా గొంతుక ,/మల్యాల ప్రతినిధి మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని ఆదివారం శ్రీ విశ్వా వసు నామ ఉగాది పండగ సందర్భంగా భారీగా భక్తుల రాకతో ఆలయంతో పాటు పరిసరాలు కిటకిటలాడాయి. ఆంజనేయస్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి,వెంకటేశ్వర స్వామివారికి అభిషేకం,అమ్మవారికి కుంకుమ అర్చన చేసి అలంకరణ చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు.

